# ‘ఒకనాటి చిలిపిపని’

శ్రీ రామారావు



నేను చదువుకునే రోజుల నుంచీ నాలో ఒక కోర్కె ఉండేది. ఆకోర్కె నాలో—ఎప్పుడు, ఎలా కలిగిందో నా కిప్పుడు గుర్తులేదు. ఆ కోర్కె ఏమిటో చెప్పనా ? వింటే నవ్వుతారేమో .... నా కెప్పుడూ తెలియని ఒక అతి చిన్న రైలు స్టేషన్లో, చీకటిలో, ఒంటరిగా, ప్లాట్ఫారం అనబడే మట్టి రోడ్డుమీద అటూ ఇటూ పచార్లు చేస్తూ, సిగరెట్లు కాలుస్తూ, రైలుకోసం ఎదురు చూస్తూ గడపాలని. నాలో ఇంతకాలంగా ఉంటూ వచ్చిన ఈ కోర్కె తీరే అవకాశం ఇన్నాళ్ళుగా లభించలేదు. ఇవాళ నా కోర్కె మా చెల్లాయి పెళ్లి సమ్మంధం ద్వారా తీరింది. ఆ తీరటం రైలుకోసం అలా ఎదురుచూడటంలోని ఆనందం— మొదటి అరగంటలోనే తీరాయి. ఆ తర్వాత విసుగు పుట్టుకు వచ్చింది. నామీద నాకే చిరాకేసింది. ఛీ ఛీ, ఇలాటి కోర్కె కోరుకున్నా నెందుకా అనిపించింది.

ఆ పల్లెటూరిలో బి. కాం. చదివిన కుర్రవా డున్నాడంటే మా చెల్లాయికి పెళ్లి సమ్మంధం చూడటాని కెళ్లాను. కుర్రవాడు బాగానే ఉన్నాడు. నాకు నచ్చాడు. నాకు నచ్చనిదల్లా కుర్రవాడి తండ్రే ! ఆయన తీరే ! ఆయన పదివేలు కట్నం కావాలని కొండనెక్కి కూర్చున్నాడు. అంతపైకి నేను ఎక్కలేక, ఆయన్ని కిందకి దింపలేక, ఈ సమ్మంధానికి కూడ నీళ్లు వదులుకొని, ఉసూరు మంటూ ఆ వూరికీ, ఈ స్టేషనుకు మధ్యనున్న నాలుగున్నర మైళ్ల దూరాన్ని నడిచి వచ్చేసరికి చీకటి పడింది. రావల్సిన బండి రెండున్నర గంటలు లేటన్నమాట వినగానే ఇందాక చెప్పానే, ఆ పిచ్చి కోర్కె నాలో బలంగా కదిలింది. ఉల్లాసంగా సిగరెట్టు వెలిగించి పచార్లు చెయ్యటం మొదలు పెట్టాను. అరగంట గడిచేసరికి నా కోర్కె తీరటం, విసువు, చిరాకు పుట్టటం జరిగింది. దీనికి తోడు ఒక వ్యక్తి ఒంటినిండా శాలువ కప్పుకుని వసారాలో ఉన్న బెంచీమీద తీరిగ్గా కూర్చుని, ఖంగు ఖంగున దగ్గుతున్నాడు. ఎడతెరపిలేకుండా. నా కసహ్యం వేసింది.

సిగరెట్లు కాల్చి కాల్చి నా గొంతుకెండిపోయింది. మంచినీళ్లు త్రాగాలనిపించింది. వసారా లోని కెళ్లాను. కూజాలోని చల్లటి మంచినీళ్లు రెండు గ్లాసులు త్రాగాను. బెంచీమీద కూర్చున్న వ్యక్తి నీరసంగా నన్ను పిల్చాడు. తనకు కూడ మంచినీళ్లు ఇవ్వమనడు కదా, అనుకున్నా. తన దగ్గుతోనే కాకుండా మాటలతో కూడ చంప దల్చుకున్నాడా ? విసుగ్గా దగ్గర కెళ్లాను.

‘ఏరా రాము. నన్ను గుర్తుపట్టలేదా?’ అన్నాడు. ప్రక్కన కూర్చోమన్నట్లుగా ఒక వయిపుకు జరుగుతూ.

నా ఆశ్చర్యాని కంతులేదు. ఇటివికి నా పేరు

టిట్లా తెలిసింది. వెంటనే గుర్తుపట్టలేదా అంటు న్నాడు. ఎవరితను? చిక్కి శల్యమై వున్న అతణ్ణి చూస్తుంటే నాకు తెలిసిన వాళ్ళు ఎవరూ గుర్తుకు రావటంలేదు. అతనిమీద వారగ పడుతున్న స్టేషను దీపం కాంతిలో అతన్ని నిదానంగా చూస్తూ, నా జ్ఞాపకాలను త్రవ్వుకున్నా. అతని కళ్ళు తళతళ మెరుస్తున్నాయి. ఆ కళ్ళను ఎక్కడో చూచిన గుర్తు. ఆ కళ్ళు........అవును.......ఆ కళ్ళు మా మధువే!

'నీవురా, మధూ!' అంటూ ప్రక్కన కూర్చు న్నాను.

ఇందాక ఏ వ్యక్తినయితే చూచి విసుక్కుని చిరాకు పడ్డానో, ఆ వ్యక్తి నా ప్రాణ స్నేహితుడు మధు!

'చీకట్లో నన్నెలా పోల్చుకో గలిగావురా, మధూ?' అని అడిగాను.

మధు, 'నీవు పచార్లు చేస్తుంటే చూశాను. నీ నడక నాకు గుర్తే గా. నీవు వేయి మందిలో ఎక్కడ ఉన్నా నీ నడకనుబట్టి నిన్ను పోల్చుకో గల మురా. నీ ఎగుడు దిగుడుల నడకను మర్చిపోతామురా' నవ్వుతూ అన్నాడు.

నేనూ నవ్వాను. నా కెంతో ఆనందంగా ఉంది. ఎన్నో సంవత్సరాల తర్వాత నా మిత్రుణ్ణి కలుసు కున్నందుకు. అందులోనూ—ఈ చీకటి రాత్రి, ఈ స్టేషన్లో, వంటరితనాన్ని భరింపజాలని స్థితిలో ఉండగా పాత స్నేహితుడు కలవటం చాల సంతోషదాయకమైన విషయం. కాని వాడి దగ్గు, వాడి ఆకారం నాకు విచారాన్ని కలిగించింది.

'ఇదేంటిరా, మధూ! ఇలా అయిపోయా వేమిటి? ఈ దగ్గేమిటి?' దగ్గరికి జరిగి భుజంమీద చేయి వేస్తూ ఆప్యాయతగా అడిగాను.

దానికి నవ్వి, వాడు చెప్పిన సమాధానం ఇది!

'టి. బి. రా బ్రదర్. ఒక లంగ్ దాదాపు చెడి పోయింది.'

టి. బి.—ఎంత భయంకర వ్యాధి! ఒక లంగ్ చెడిపోయింది—ఎంత దారుణ స్థితి! చాల కాలం తర్వాత అనుకోకుండా కలిశాం అని ఆనందంతో ఇదవుతుంటే వాడు చెప్పిన వార్త ఇది!

పది సంవత్సరాల క్రితం మేమంతా రూంమే ట్సుగా ఉన్నప్పుడున్న మధుకు, ఇప్పటి మధుకు పోలిక ఎక్కడ? ఆ రోజుల్లో వీడు ఉక్కు ముక్క లాగా ఉండేవాడు. అప్పట్లో, గేమ్సుల్లో వీడు మా కాలేజి ఛాంపియన్. ఎప్పుడూ నవ్వుతూ, త్రుళ్ళుతూ ఉషారుగా ఉండేవాడు. మేం రూంమే ట్సుగా ఉన్న నాల్గు సంవత్సరాలల్లో రోగంతో ఎప్పుడూ మంచాన పడుకుని ఎరుగడు. ఆఖరికి వీడికి తలనొప్పి కూడ వచ్చేదికాదు. అంత ఆరో గ్యంగా, ఉషారుగా ఉండే మా మధుకా ఈ భయం కర వ్యాధి! ఎవరికైనా ఏదయినా కష్టమొస్తే చూస్తూ పూరుకునేవాడుకాదు. ఆదుకొని చేత నయిన సహాయం చేసేవాడు. పరీక్షల్లో ఒకసారి నాకు జ్వర మొస్తే, నా కెన్ని ఉపచారాలు చేశాడు! ఆ నాలుగు రోజులూ చదువు కూడా మానేసి నన్ను కనిపెట్టుకుని నా ప్రక్కనే కూర్చున్నాడు. మధులాటి జాలి హృదయుడ్ని విధి ఎంత క్రూరంగా హింసిస్తుంది! వీడేం చేశాడని భగవంతుడు వీడి కిలాటి కఠిన శిక్ష విధించాడు!

నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నా కన్నీళ్ళు మా వాడు చూడకుండా ఉండాలని ప్రయత్నించా. కాని వాడు కనిపెట్టేశాడు.

ప్రేమగా ఒకచేయి నా భుజంమీదవేసి, రెండో చేత్తో నా కన్నీరు తుడుస్తూ, 'ఛా, అదేంటిరా! కళ్ళ నీళ్ళు పెట్టుకుంటున్నా వెందుకు? ఈరోగం నన్నేం చేస్తుందిరా?' అన్నాడు.

మాటల్లోపెట్టి నన్ను మరిపించాలని. 'నీకు పెళ్ళయిందా? పిల్లలెంతమంది? ఏ ఉద్యోగం చేస్తున్నావు? జీతమెంత? మీ అమ్మగారు బాగు న్నారా? మన ప్రసాదెక్కడ ఉన్నాడు? ఏం చేస్తు న్నాడు?'.......ఇలా ఎన్నో ప్రశ్నలు అడిగి, సమా ధానాలు చెప్పించుకున్నాడు.

మళ్లీ వాడికి దగ్గు తెర వచ్చింది. అయిదు నిమిషాలసేపు ఎడతెరిపి లేకుండా దగ్గాడు. దగ్గు తగ్గిన తర్వాత ఆయాసం తీర్చుకుంటూ అడిగాడు: అవునురా, రామూ! మన పనిమనిషి లచ్చిమి ఇప్పు డెక్కడ ఉందిరా? ఆ రోజుల్లో దాని మొగుడు దాన్ని చావకొట్టుతుండేవాడు కదూ?'

అబ్బ! వీడి కెంత గుర్తు! ఆఖరికి పనిమనిషి పేరుతో సహా గుర్తుంది. అవును మా పనిమనిషి లచ్చిమికి, దాని మొగుడుకు పడేదికాదు. దాన్ని ఎప్పుడూ కొట్టుతుండేవాడు. అది ఏడుస్తూవచ్చి మా, మధుకు చెప్పుకునేది. వీడు దాని మొగుణ్ని పిలిపించి వాళ్ళిద్దరి తగవునూ ఓపిగ్గా విని, సర్ది చెప్పి పంపిం చేవాడు. ఇదీ వీడి పని!

లచ్చిమిని, దాని మొగుడు త్రాగి కత్తితో పొడిచి చంపి, జైలు కెళ్ళిన సంగతి వీడికి తెలి యదా! అవును. తెలియదు. అప్పుడు వీడు లేడు. ఏమయ్యాడబ్బా! ...... అవునవును గుర్తు కొచ్చింది.........ఫోర్తియర్ చివర్లో మధు ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయాడు. అప్పుడు మేమంతా వీడికోసం వెదికాం. వీడింటికి ఉత్త రాలు రాశాం. వాళ్ల నాన్న, అమ్మ వాళ్ళు వచ్చి ఏడ్చారు పేపర్లో కూడా వేయించాం. ఆ తర్వాత మళ్లీ వీడు నాకు కనిపించలేదు. ఈనాటికీ స్థితిలో కనిపిం చాడు. ఇన్ని సంవత్సరాలుగా వీడి సంగతే మర్చి పోయాం. అప్పుడలా ఎందుకెళ్లాడో మా కెవరికీ తెలియదు. ఇంతకాలం వీ డెక్కడ ఉన్నాడో ఏం జేశాడో, ఎందుకిలా అయినాడో?

ఈ సంగతులన్నీ ఇప్పుడు మధును అడిగాను. నేనా పాత సంగతులన్నీ ఎత్తగానే, అసలే కళా విహీనమైన మా వాడి మొగం నల్లగా మాడి పోయింది. వాడి కళ్ళల్లో ఏవో భయంకర జ్ఞాప కాలు కదుల్లాడడం మొదలు పెట్టాయి. బలవ తంగా చిరునవ్వు తెచ్చుకుని ఇలా అన్నాడు.

'ఏంలేదురా. సరదాగా ఏంతోచక వెళ్ళిపోయాను మీరు పేపర్లో వేయించిన ప్రకటన కూడ చూచాను. కాని తిరిగి రాబుద్ధి కాలేదు. దేశమంతా ఈ చివర్నుండి ఆ చివర వరకు తిరిగాను. ఆ తిరుగుడు తోనే ఈ జబ్బు పట్టుకుంది. చేతిలో డబ్బు కూడా అయిపోయింది. రెండేళ్ళ క్రితం ఇంటికి తిరిగి వచ్చాను. నా దిగులుతో అమ్మ అప్పటికే చనిపోయింది. నాన్న నిరుడు పోయాడు. ప్రస్తుతం నేను ఇంటివద్దే ఉంటున్నాను. డాక్టర్లు మదనపల్లి పొమ్మంటున్నారు. చేతిలో డబ్బు లేదు. మాకీ ఊళ్లో భూములున్నాయి. రైతులు సరిగ్గా డబ్బు ఇవ్వటంలేదు. డబ్బు వసూలు చేసుకుపోదామని వచ్చాను. ఏదో కొంత వసూలు అయిందనుకో. ఇంటి కెళ్ళి, అట్నుంచి మదనపల్లికి వెళ్లుతాను.'

సరదాగా, ఏం తోచక దేశాలు పట్టిపోతానంటే ఎలా నమ్మాలి? ఏదో ఉంది. మధు దాస్తున్నాడు. అసలయిన కారణం వాడు చెప్తుతే వినవల్సిందే! నేను అడిగినా చెప్పడు.

ఇంతలో స్టేషను గంట మ్రోగింది.

'ఏ బండి రాబోతుందో, కాస్త వెళ్ళి కనుక్కోరా రామూ!' అన్నాడు.

వెళ్ళి కనుక్కున్నాను. నేను వెళ్ళవల్సిన బండి కాదు. మధు ఊరివయిపు వెళ్ళే బండి వస్తుంది. వచ్చి చెప్పాను. టిక్కెట్టు తెచ్చిపెట్టమన్నాడు. తెచ్చిపెట్టాను. లేచి నిల్చున్నాడు. ఇంకా కొద్ది నిమిషాలల్లో వాడి ట్రైను రాబోతుంది. ట్రైను రాగానే మధు వెళ్ళిపోతాడు. మళ్లీ ఈ జీవితంలో కనిపిస్తాడో, కనిపించడో? నాల్గు సంవత్సరాలు సొంతన్నదమ్ముల్లాగా గడిపాం. పది సంవత్సరాల తర్వాత అనుకోకుండా కలిశాం. మధు భయంకర మైన వ్యాధితో బాధపడుతున్నాడు. దీన్ని చూస్తుంటే ఇంక ఎన్నాళ్ళో బ్రతకడనిపిస్తుంది. నాకు కడు పులో దేవినట్లయింది. ఏడ్పు ముంచుకొస్తుంది. వణుకుతున్న చేతితో వాడి చేయి గట్టిగా పట్టు కున్నాను. వాడు దిగులుగా నా మొగంలోకి చూశాడు

మూడోగంట కూడ మ్రోగింది. రెక్కవాలింది

'ఏం రా మధూ, నీవు పెళ్ళి చేసుకోలేదురా?

మధు మొగం మళ్లీ నల్లగా మాడిపోయింది వాడి గుండెల్లో మంటలు రేగుతుంటె, ఆ మంట లాలుకూ వెలుగు, వాడి కళ్ళల్లో ప్రతిబింబిస్తున్న ట్లుగా వాడి కళ్లు ధగధగ లాడినాయి. క్రిం పెదవిని గట్టిగా కొరుకుతూ, చీకటిలోకి చూస్తూ ఇలా అన్నాడు:

'అలాటి పిచ్చిపని చేయదల్చలేదురా. ఆడదా నమ్మట మంత బుద్ధి తక్కువ పని ఇంకొకటి లేద నా స్వానుభవంమీద తెలుసుకున్నాను. నే నీ నా ఇలా అయిపోవటానికి కారణ మెవరో తెలుసా ఒక పదహారు సంవత్సరాల పిల్ల. ఆ పిల్ల నన దగాజేసింది. నా జీవితంతో ఆటలు ఆడుకుంది ఈ జీవితంలో మర్చిపోలేని గట్టి దెబ్బ కొట్టింది- చెప్పుకుపోతున్నాడు

మా మధు ఇలా అవటానికి పదహారు సంవ రాల పిల్లా కారణం? మా వాణ్ని ఇలా చేసిందం

42 వ పేజీ చూడం

ఒక చిన్న అమ్మాయి చేతికి రెండు పది నయాపైసలు ఇచ్చి పంపింది వాళ్ళమ్మ, ఒకటి దేవుడి గుడిలో వేసి రెండో దానితో ఏదయినా కొనుక్కు తినమంది. దారిలో ఒకనాణెం సైడుకాలువ లోకి దొర్లింది.

"అయ్యో దేవుడి డబ్బు పోయిందే!" అంది చిన్న అమ్మాయి.

కె. వి. ఎస్. (చీరాల)

# శిరోజాలురాలుచున్నవా?
## శిరోజాలు కురచగా బిరుసుగా నున్నవా?



వాడండి

# ఝరన్

**అది ఎట్లు చర్యజరుపునో చూడండి!**

**మీ కిష్టమైన ఏనూనెలోనైనా దానిని కలపండి! అది ఎంత త్వరగా శిరోజాలు రాలుటను ఆపి పొగసైన పొడవగు శిరోజాలను ఎట్లుపెంచునో మీకు ఆశ్చర్యమగును.**

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: సుగంధ మర్ అహమదాబాద్-1

MPS Tel. ఏజెంట్లు: సి. నరోత్తమ్ అండ్ కం, బొంబాయి-2

స్టాకిస్టులు: మెస్సర్స్ పువ్వాడ పుల్లయ్య & సన్స్, మెయిన్ రోడ్, విజయవాడ * మెస్సర్స్ కృష్ణా ఎంపోరియం, మెయిన్‌రోడ్, కాకినాడ * మెస్సర్స్ వైజాగ్ ఎంపోరియం, మెయిన్‌రోడ్, విశాఖపట్నం * మెస్సర్స్ శ్రీ కృష్ణా మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, పాలచెట్టు రోడ్, శ్రీకాకుళం.



ఓం! తత్! సత్!



# సుఖ జీవిత సేవ
"సిద్ధవైద్య మహిమ"

సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

# 'మేల్ మాయిల్ మందు'

(Regd.)

**దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి**

వల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్లు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిమురు, మొదిలో పొడిచినప్పుడు నొప్పిలేకుండుట, నిప్పుపడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్‌నీరు సర్వఅవయములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతివ్రేళ్ళ ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదమునందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలు చేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్ట పడుట, చూచుటకు విసుగుపుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

**1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 7/-**
**తపాల ఖర్చు రు. 2/-**

**స్నానమునకు ఉత్తమమైన 8 ఔన్సుల శ్రీ పరమాత్మతైలం రు. 2-50**
**తపాల ఖర్చు రు. 1-50.**

సిద్ధ డాక్టర్

# కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు,
*5/22*, మేల్ మాయిల్ P. O., (N. A. Dt.)


# ఒకనాటి చిలిపిపని

21 వ పేజీ తరువాయి

ఆ పిల్ల రాక్షసి అయి ఉండాలి. ఆ పిల్ల ఇప్పుడీ సమయంలో నా కళ్లముందు కనిపిస్తే గొంతుక పిసికి పారేద్దును, నా మిత్రుడ్ని మోసం చేసినందుకు వాడ్ని స్థితికి తెచ్చినందుకు.

''—మనం చదువుకుంటున్న రోజుల్లో మాలతి అని ఒక అమ్మాయిని గురించి చెప్పుతుండే వాణ్ణి గుర్తుందా? మే మిద్దరం చిన్నప్పట్నుంచి కలిసి చదువుకున్నామని, ఒకరి నొకరం ప్రేమించుకున్నామని, పెద్ద లంగీకరించినా అంగీకరించకపోయినా పెళ్ళి చేసుకుంటానని నిశ్చయించుకున్నామని చెప్పుతుండేవాణ్ణి. అప్పుడప్పుడు ఆ అమ్మాయి రాసిన ఉత్తరాలను నీకు చదివి వినిపిస్తుండేవాణ్ణి కూడ... మనం ఫోర్తియర్ చదువుతున్నప్పుడు మాలతి వాళ్ల పెద్దవాళ్లు పెళ్ళి చెయ్యటానికి నిశ్చయించారు. మాలతి మా ప్రేమ సంగతి చెప్పింది. ఎందుకనో వాళ్ల పెద్దవాళ్లు వప్పుకోలేదు. వేరే సమ్మంధం నిశ్చయించారు. ఈ సంగతి నాకు ఉత్తరం రాసింది. మీ పెద్దవాళ్ల నెదిరించి నాతో వచ్చేయగల ధైర్యముంటే ఉత్తరంరాయి, నేను వచ్చి నిన్ను తీసుకుని వెళ్తాను అని నేను ఉత్తరం రాశాను. దానికి పెద్దలు సంఘం, పరువు, ప్రతిష్ఠ అని ఏమేమో రాసింది. నాకు కోపం వచ్చింది. అంత ధైర్యం లేనిది ప్రేమిచటం దేనికి? కుటుంబ పరువు ప్రతిష్ఠలని—మన ప్రేమను, మన భవిష్యత్తును, మన మధుర స్వప్నాలను బలి చేసుకుంటావా! వారం రోజులు గడువు పెట్టుతున్నాను. ఈ వారం లోపల బాగా ఆలోచించుకుని ఏ విషయమూ ఉత్తరం వ్రాయి. గడువు లోపల నీ దగ్గర్నుండి జవాబు రాకపోతే, ఇక నీకూ నాకూ ఇంతే అని ఉత్తరం రాశాను—'

మధు ఆయాసంతో ఆవేశంగా చెప్పుకుపోతున్నాడు. ఇంతలో, రైలు వచ్చి ఆగింది. మధు ఎక్కి కూర్చున్నాడు.

'—గడువుదాటి వారం దాటినా మాలతి దగ్గర్నుండి జవాబు రాలేదు. అంటే, అయినవాళ్ళను కాదని నాతో రావటాని కంగీకరించలేదన్నమాట. ప్రేమను నేను తీసికున్నంత లోతుగా తీసుకోలేదన్న మాట. మాలతిని గురించి, మా ప్రేమను గురించి ఎన్నెన్నో వూహించుకున్న నాకు తగిలిన ఎదురుదెబ్బ ఇది......నాలో తీరని అశాంతి రేగింది. జీవితంమీద విరక్తి కలిగింది. బ్యాంకులోవున్న రెండు వేల రూపాయిలు తీసుకుని దేశాలమీద పడ్డాను..... నన్ను మోసం చేసిన మాలతిమీద కసికొద్ది త్రాగుడు, వ్యభిచారం ప్రారంభించాను. నా పతనంలో మాలతి అపజయాన్ని వూహించుకుంటూ ఆనందించాను......ఇలా పాడైపోయాను. ఈ స్థితికి వచ్చాను.'

నా చేతిలో వున్న మధు చేతిని లాక్కుని రైలు ముందుకు సాగింది. చూపు దాటిపోయింది. బరువుగా వెనక్కి తిరిగాను. నా నీడ నా ముందుకు వచ్చి నిలబడింది. రెండడుగులు వేశాను. నానీడ రెండడుగులు వేసింది. నానీడ నాముందు నడుస్తుంది. నా ఆలోచనలు వెనక్కి సాగుతున్నాయి. తారు ప్రగుమ్మరించినట్లు నా నీడ.......మసక మసకగా పది సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలు......

.......ఆరోజు రూంలో నే నొక్కడ్నే ఉన్నాను. మధు, మిగిలిన ఫ్రండ్సు కలిసి మ్యాట్నీ సినిమాకి

ళ్ళారు. మా వూరెళ్ళే ప్రయాణంలో నేను వాళ్ళతోపాటు వెళ్ళలేదు. ఇంతలో పోస్టు వచ్చింది. మధుపేర ఒక నకవరు వచ్చింది. అది వాడి ప్రేయసి మాలతి దగ్గర్నుండి వచ్చింది. మాలతి దగ్గర్నుండి ఉత్తరం వస్తే దాన్ని దాచేసి, వాడ్ని ఏడిపించి, వాడి దగ్గర పార్టీ తీసుకుగాని ఇచ్చేవాడ్ని కాదు. ఇప్పుడీ కవరు అలమరలో పడేస్తే వాడు తీసుకుంటాడు. మా వూరెళ్ళుతున్నాను కాబట్టి నాకు పార్టీ ఉండదు. నేను ఎలాగూ రెండు రోజుల్లో తిరిగి వస్తాను కాబట్టి ఉత్తరాన్ని నా వెంట తీసికెళ్ళి వూరునుండి వచ్చిన తర్వాత మధును ఏడిపించి ఇచ్చి పార్టీ తీసుకోవాలి. ఆ ఉత్తరాన్ని జేబులో పెట్టుకుని మధు వాళ్ళు సినిమానుండి తిరిగి రాక ముందే మా వూరెళ్ళిపోయాను. దురదృష్టంకొద్దీ మా ఊరెళ్ళగానే నాకు జ్వరం వచ్చింది. పది రోజులు లంఖణాలు చేశాను. ఆ పది రోజులు ఆ ఉత్తరం సంగతే మర్చిపోయాను. నేను పథ్యం తీసికొని తిరిగి టవును వెళ్ళేసరికి పదిహేను రోజులు దాటింది. నేను వెళ్ళేసరికి, మధు ఊరొదిలి పోయాడని మా ఫ్రండ్సు చెప్పారు. వాడికోసం తిరగటం, పేపర్లో ప్రకటనలు వేయించటం, వాడి వాళ్ళకు ఉత్తరాలు రాయటం—ఈ హడావుడిలో ఒక నెల తర్వాత గాని ఆ ఉత్తరం గుర్తుకు రాలేదు. గుర్తుకు వచ్చిన తర్వాత ఆ ఉత్తరంలో ఏమి ఉందోనని చింపి చదివాను. మాలతి రాసింది. రెండే వాక్యా 'నీవు రాసిన దానికి నా కంగీకారమే! నీవు ఎప్పుడొచ్చినా సరే!......' అప్పట్లో ఆ వాక్యాలను నే పట్టించుకోలేదు. ఏమిటోలే అని వూరుకున్నాను.

ఇప్పుడు మధు చెప్పిన కథ విన్న తర్వాత వాడి దీన స్థితి కళ్ళారా చూచిన తర్వాత ఆ రెండు వాక్యాలల్లో ఎంత అర్థముందో అర్థమయింది. ఆ రెండు వాక్యాలున్న ఆ ఉత్తరం మా వాడి భవిష్యత్తును నిర్ణయించేటంత శక్తివంతమయినది. కాని, ఆ ఉత్తరం వాడి చేతుల్లో పడలేదు. పండంటి జీవితాన్ని చేతులారా పాడుచేసుకున్నాడు. దీని కంతటికీ కారణం నేను—నేను, సరదాకు చేసిన ఒక పిచ్చి పని ఇంత చేసింది. మిత్రుడి జీవితాన్ని నాశనం చేసిన నీచుణ్ని. నా పాపానికి నిష్కృతి ఏమిటి? నా ఈ నేరానికి శిక్ష ఏమిటి? ఎంతటి కఠిన శిక్షను అనుభవించినా నా పాపం ఇంకా మిగిలి పోతుంది......

నేను ఎక్కవల్సిన బండి వస్తున్నట్టుగా స్టేషను గంట గణగణ మ్రోగింది.

*　　*　　*

'నేను మధుగారి దగ్గర్నుండి వస్తున్నాను. ఆయన మీకీ ఉత్తరాన్ని ఇవ్వమన్నారు' అని ఆ వచ్చిన పెద్దమనిషి ఒక ఉత్తరాన్ని అందించగానే పైన జరిగిన కథ అంతా నా కళ్ళముందు కట్టినట్లు మెదిలింది.

'అలా కూర్చోండి. అన్నట్లు మీ పేరేమన్నారు.'

'నన్ను రాజశేఖరం అంటారండి' అని ఆయన నేను చూపించిన కుర్చీలో కూర్చున్నారు.

మా మధు రాసిన ఉత్తరం చదవటం మొదలు పెట్టాను.

'నీవు ఈ శానిటోరియంకు రాసిన ఉత్తరం అందింది. రాము! ఇందులో నీవు చేసిన పాపం ఏమీ లేదు. నీవు నాకేదో ద్రోహం చేశానని బాధ పడాల్సిన అవసరం అంతకంటే లేదు. నాకిలా జరగాలని రాసి పెట్టి ఉంది. అది నీ ద్వారా జరిగింది. నీవు కాకపోతే మరింకెవరి ద్వారానో జరిగి ఉండేది. నీ ద్వారా ఇలా జరగటంవల్ల నా కొక పెద్ద మేలు జరిగినట్లే! మిత్రుడవు కాబట్టి సహృయంతో జరిగిన విషయాన్ని రాశావు. అదే నీవు నాకు చేసిన మేలు. నా కదే పదివేలు. ఈ ఆఖరి దశలో నీ ఉత్తరం నా కెంతో బలాన్ని, మనఃశాంతిని చేకూర్చింది. నా అపోహ తొలగిపోయింది. మాలతి నన్ను హృదయ పూర్వకంగా, నిర్మలంగా ప్రేమించిందన్న తృప్తి నా [illegible]గిలిం[illegible]. అది చాలు నాకు!

నిజంగా న మ లతి కూడ నన్ను లోతుగా ప్రేమించింది. అం కనే దాంపత్య జీవితంలో సుఖపడలేక పోయింది. నన్ను మరవలేకపోయింది. తన ప్రేమ విఫలమై పోయేసరికి జీవితంమీద, ఈ లోకంమీద విపరీతమైన ద్వేషాన్ని పెంచుకుంది. అందరిమీద పగ తీర్చుకోవాలి, జీవితంలో ఏదో ఒక వెంచర్ చెయ్యాలి. ఏం చెయ్యగలదు. తన చేతుల్లో ఏముంది? తన చేతుల్లో ఉన్నదల్లా తన సంసారం. తన కసిని, ద్వేషాన్ని తన భర్తమీద, తన సంసారంమీద తీర్చుకుంది. కావాలని తన సంసారాన్ని నరకం చేసుకుంది. రెండు సంవత్సరాల క్రితం ఒకానొక ఉద్రిక్త పరిస్థితిలో, నరాల బలహీనతవల్ల తన్ను తాను కంట్రోల్ చేసుకోలేక కిరసనాయిల్ పోసుకుని వళ్ళు కాల్చుకుని చనిపోయింది......తనను ఎంతో గొప్పగా ప్రేమించిన భర్త జీవితంలో మంటలు రేపింది. ఫలితం అతని క్యాండ టి. బి. ఎటాక్ అయింది. ఇప్పుడు ఈ శానిటోరియమ్‌లోనే ఉన్నాడు. నా ప్రక్క బెడ్డు అతనిది. అతని ద్వారానే ఈ సంగతులన్నీ తెలిశాయి.....ఎవరేం జేస్తారు? ఎవరికి ఎలా జరగాలని రాసి పెట్టి ఉంటుందో అలా జరగవల్సిందే! విధి విధానాన్ని ఎవరు తప్పించగలరు? దీంట్లో నీవు కావాలని మాకు చేసిన ద్రోహం ఏమీ లేదు. విధి చేతుల్లో నీవు ఒక సాధనానివి మాత్రమే!

నీవు బాధ పడవల్సింది. నేను నిన్ను మన్నించావల్సిందేమీ లేదని మళ్ళీ ఇంకొకసారి చెప్పుతున్నా.

ఇక ఉంటాను,
నీ మధు.'

మధు నన్ను మన్నించాడు. నా మధు సంగతి నాకు తెలుసు. వాడిది గొప్ప హృదయం. ఎంత మంచివాడు కాకపోతే, నే నింత చేసినా నా తప్పేమీ లేదంటాడా? అంత మంచివాడి జబ్బు తప్పకుండా తగ్గిపోతుంది. భగవంతుడు దయామయుడు. మా వాడ్ని మళ్ళీ ఈ మనుషుల్లో పడేస్తాడు. ఒకసారి మదనపల్లి వెళ్ళి వాడ్ని చూచి రావాలి.

తృప్తిగా నిట్టూర్చి ఉత్తరాన్ని మడిచిపెట్టులూ రాజశేఖరంగారి వంక చూచి 'మా మధు ఎలా ఉన్నాడండి? కులాసాగా ఉన్నాడా?' అని అడిగాను.

ఆయన చేతి గోళ్ళవంక చూసుకుంటూ, 'ఆయన చనిపోయి వారం దాటిందండి' అన్నాడు!

రాజశేఖరంగారిని సాగనంపటానికి గేటుదాకా వెంట వెళ్ళాను. 'ఉంటానండి మాష్టారు. మీరివిషయంలో అనవసరంగా బాధ పడకండి—' నా భుజం మీద చేయివేసి అన్నాడాయన.


నేను చేసిన అవివేకపు పనికి బాధపడకుండా ఎలా ఉండగలను?


గేటుతెరచాను. రెండడుగుల ముందువేశాడాయన.

'అన్నట్టు మా మధు మీ కెలా తెలుసు? మీరు కాలేజి స్నేహితులవుతారా?' అని అడిగాను.

'నేను మాలతి భర్తనండి!' అని, వెనక్కి తిరిగి చూడకుండా గబగబ నడుచుకుంటూ వెళ్ళిపోయాడాయన.

★

ORIGINAL RaceK REGD.

హై పవర్
లాంతరులు
350 కాండ్లు పవరు
ఈ రంగంలో
దీనికి
ఒక దానికి
IS:1384 ISI
సైజు: 2
స్టాండర్డ్ మార్కు
వున్నది
రాసెక్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లి.,
శ్రీజి భవన్ లోహార్ స్ట్రీట్, బొంబాయి-2.
డిస్ట్రిబ్యూటర్స్:
ఎఫ్. రాసెక్ & కం.
ప్రయివేట్ లిమిటెడ్
2006 ... 2121 ... 1248

ఇంటికి వచ్చేటప్పుడు
Parry's పారీస్
మిఠాయిలు మరచిపోవద్దు

మీరెంతైనా ఆనందిస్తారు
పారీస్
ఆర్చర్డ్ ఫ్రూట్స్
తయారీ:
పారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్. మద్రాసు
JWT/PRS-2269